# ఊరికి ఉత్తరాన....


ఎస్. పురుషోత్తమాచార్య

"మీరు చావాలనుకోవడం అవివేకం" సుపరిచితంలా తోచిన ఆడగొంతు. మత్తులో వున్న రామచంద్రుడికి ఆవిడ రూపం లీలగా కనిపించింది. వాలిపోతూన్న అతడి కనురెప్పల సందుల్లోంచి ఆవిడ గుండెల లోయలు కనువిందు

ఊరికి ఉత్తరాన ఉత్తుంగ హిమాచలంలాంటి కొండలు, వాటి చెరియల్లోంచి జాలువారుతున్న జలపాతం! కొండ ప్రక్క నుంచి నదీ ప్రవాహం మందగించి సుళ్లు తిరుగుతూ నిర్మానుష్యమైన రోడ్డు బ్రిడ్జి క్రిందినుంచి లయబద్ధంగా పరుగుదీస్తోంది. బ్రిడ్జి కిరువైపులా నల్లటి తారురోడ్డు కటిక దరిద్రుడి కొంపలా కనుచూపుమేరా బోసిగా వుంది. బ్రిడ్జి ప్రక్కనే నిండు చూలాలిలా గుండ్రని ఎత్తయిన మర్రిచెట్టు... చీకటి జడల్లా వ్రేలాడుతూన్న ఊడలు...

దినకరుడి దివ్వె ఆరిపోయింది.

చీకటి చిల్లుల దుప్పటిని కప్పుకుంది.



మసక చీకట్లో మత్తుతో చిత్తయిపోయిన అర్భకపు ప్రాణిలా గాలిలో తేలిపోతూ అడుగులు తడబడుతూండగా బ్రిడ్జి మొగదలి మర్రిచెట్టుని చేరి ఊడల ఆధారంతో నిలదొక్కుకున్నాడు రామచంద్రుడు.

రామచంద్రుడి కళ్లు ప్రక్కనున్న నదిలా, వరదలై ప్రవహిస్తున్నాయి. అతగాడి గుండెపోటు సమ్మెటపోటులా వెలికి వినవస్తూ అలికిడిలేని ఆ పరిసరాల్లో అలజడిని సృష్టిస్తోంది.

ఊడ పట్టు జారి కుప్పలా కూలిపోయాడు రామచంద్రుడు.

నేల తగిలిన అతని శిరస్సు ఓ కొండరాతిని తగిలి బొప్పి కట్టింది. బొప్పిని తడుముగానే నొప్పి వంటినిండా వ్యాపించింది.

భార్య వదిలేసిన మగాడిలా అవమానభారాన్ని మోయలేక చుట్టూవున్న ప్రపంచపు నైతిక విలువల్లో నమ్మకం కోల్పోయి బ్రతుకు మీద రక్తిలేక లోకానికే ముక్తిని ప్రసాదించే ప్రయత్నంలో కొండ కింది నదిలో బెండులా తేలిపోదామనే నిర్ణయంతో నిర్వీర్యంగా అక్కడికి చేరాడు రామచంద్రుడు.

అరుంధతి ఇల్లువదిలి వారం దాటింది.

ఆ క్షణంలో పెద్ద వెలుగు, తక్షణం కటిక చీకటి ఆ చీకట్లో లీలగా అరుంధతి.

అరుంధతి! రామచంద్రుడు...! పురాణాల్ని కాస్త ఎడంగా పెడితే ప్రస్తుత ప్రపంచంలో వారిరువురూ భార్యాభర్తలు. ఇరువురి మధ్య అన్యోన్యం శూన్యం.

తల్లి వడిలోని శిశువులా అరుంధతి వొళ్లో కళ్లు మూసుకున్న గంగిగోవులాంటి రామచంద్రుడిని నిర్దాక్షిణ్యంగా ప్రక్కకి తోసి ఓ అర్థరాత్రిపూట మరో మగాడి పొందుకోరి ఇల్లు వదిలింది అరుంధతి.

ఇరుగు పొరుగిళ్ల సూటిపోటి మాటలతో గుండెలు తూట్లు పడిపోగా పరామర్శించే మరో ప్రాణిలేక నీరుగారిపోయాడు రామచంద్రుడు.

"రామచంద్రుడు అసమర్థుడు. మగతనంలేదు. పెళ్లాంపై పెత్తనం చేయలేని బడుద్దాయి. బరితెగించిన ఆడదాన్ని భరిస్తూన్న నపుంసకుడు" వగైరా వగైరా కథలు అతని గురించి ప్రచారంలోకి వచ్చాయి.

ఆకాశవాణి, దూరదర్శన్‌లు పోటీపడి ఒకే విషయాన్ని ప్రచారం చేస్తున్నట్లుగా అతనుండే వీధిలో అతని పేరు కాస్త క్షణాల్లో మార్మోగిపోయింది.

ఆ దెబ్బతో జీవితంతో విసిగిపోయాడు రామచంద్రుడు.

బాధను మరచిపోవడానికి మత్తు పానీయం జత కలిపింది.

నిన్నటిదాకా వెచ్చని పంటితో పచ్చని సంసారాన్ని పంచుకున్న భార్య కాస్తా తన బ్రతుకులో చిచ్చుని రేపి మరో మగాడితో లేచిపోవడం కలిగించిన తాపంతో చావాలనే తపన ముంచుకొచ్చిందతనికి.


మద్యం మైకంతో ఊడ పట్టు జారి మనసు పట్టు అదుపుతప్పి లోయలోకి జారిపోబోయి చావు తప్పి కన్ను

లొట్టపోయినట్లుగా ఓ ప్రక్కకి చేరిన అతనికి తిరిగి తన కర్తవ్యం కాస్త గుర్తుకు వచ్చింది.

"చావాలి! చావాలి" మూడక్షరాల ముక్తిమార్గం!

కదిలాడతను. జీవకళ క్షీణించిన అతని వదనంలో చావాలనే భావావేశం!

అడుగుల వేగం హెచ్చించి బ్రిడ్జిని చేరి తడబడు



## కథ వెనుక కథ



భావావేశం ఉధృతమయినపుడు ఊహా ప్రవాహం ఉరకలు వేస్తుంది. ఆ క్షణంలో ఎద బరువు పెరుగుతుంది. మనస్సు తడబడుతుంది. నోరు మూగపోతుంది. అప్పుడు త్వరపడగలిగితే ఆ భావం పురివిప్పిన నెమలిలా కాగితంపై సుందరంగా నర్తించగలదు. లేదా ఆగ్రహంతో తాండవనృత్యం చేయగలదు. ఆ సమయంలో ఏమాత్రం ఆలస్యం చేసినా రచయితలోని సృజనాత్మక శక్తికి అడ్డుకట్ట పడిపోతుంది. దాంతో ఆ రచనా వస్తువు కాస్త అతని మస్తిష్కపు మరపుల తెరలలోకి జారిపోతుంది. మళ్ళీ తల బ్రద్దలు కొట్టుకున్నా ఆ విషయం జ్ఞాపకంరాదు. తద్వారా పశ్చాత్తాపం తప్పదు.

అన్నట్లుగా 'పశ్చాత్తాపం' అంటే ఓ అనుభవం గుర్తుకొస్తోంది.

"పశ్చాత్తాపం మనిషికి పవిత్రతని ప్రసాదిస్తుంది". అప్రయత్నంగా ఓ రోజు ఈ వాక్యం నా నోట తెల్లవార్లూ నానింది. దాంతో ఆ భావానికి రూపకల్పన చేయాలన్న ఆలోచన కలిగింది. ఆ ప్రయత్న ఫలితమే ఈ "ఊరికి ఉత్తరాన"...

ఎస్.పురుషోత్తమాచార్య

తూ మనస్సుని అదుపులోకి తెచ్చుకున్నాడతను. క్షణంక ళ్లు మూసుకుని క్రింది ప్రవాహాన్ని చూడకుండా గాల్లోకి తేలి పోబోయేడతను.

కాని రెప్పపాటు ఆలస్యం! అతని భుజానికి తాకిన ఓ అమృతహస్తం! తెప్పరిల్లిన కళ్లు వెనక్కి తూలిన వొళ్లు... గాఢ పరిష్వంగనం!

పది నిముషాల తరువాత కళ్లు తెరిచాడు రామచం ద్రుడు.

తన తలని పరామర్శిస్తున్న సుకుమార హస్తం... వెచ్చని లాలిస్తోన్న వళ్లు... వర్షిస్తోన్న కళ్లు...

''మీరు చావాలనుకోవడం అవివేకం'' సుపరిచితం లా తోచిన ఆడగొంతు.

మత్తులో వున్న రామచంద్రుడికి ఆవిడ రూపం లీలగా కనిపించింది. వాలిపోతోన్న అతని కనురెప్పల సందుల్లోంచి ఆవిడ గుండెల లోయలు కనువిందుని చేసాయి. సంకోచం లేకుండా ఆ లోయ నడుమ తన మొహాన్ని దాచుకున్నాడతను.

''ఎవరుమీరు'' మత్తుగా గొణిగాడు రామచంద్రుడు

''బ్రతుకు మీద వెర్రి ఆశలు పెంచుకున్న పాపాత్మురాలిని. దెయ్యంగా మారి ఈ చెట్టుని చేరిన ప్రేతాన్ని!''

ఉలిక్కిపడ్డాడు రామచంద్రుడు. కానీ క్షణంలోనే తేరుకున్నాడతను.

''నీవు దెయ్యానివైనా, భూతానివైనా నాకనవసరం! నన్ను చావనీయకుండా ఎందుకాపావ్!'' అరిచాడతను.

''నేనూ దగాపడిన ప్రాణినే. ఓ నయవంచకుడిని నమ్మి ఆ కామాంధుడి కబంధ హస్తాల్లో నలిగిన నిర్భాగ్యురాలిని. నిర్జీవురాలిని! అదును చూసుకుని వాడ్ని మట్టుపెట్టిన మహాగ్ని పర్వతాన్ని!''

''అయితే!'' గావుకేక వేసాడు రామచంద్రుడు.

''నన్ను మోసం చేసిన వాడ్ని ఆ క్రింది వాగులోకి తోసాను. ఆ నీటిలో వాడు తెప్పలా తేలిపోతుంటే నా పరాభవాగ్ని చల్లారిపోయింది. కానీ మనస్సులో సంఘర్షణ మొదలైంది. లోకాల లోతులు కొలవాలనుకున్న నా సంచలనాత్మకి మిమ్మల్ని చూడగానే నా సంచారం కుంటుపడింది. త్రిశంకు స్వర్గంలో తికమకలాడుతున్నాను!!'' ప్రేతాత్మ గొంతు బొంగురుపోయింది.

''అయితే నన్నేం చేయమంటావ్?'' భారంగా ప్రశ్నించాడు రామచంద్రుడు.

''నాకో సహాయం చేయండి! నన్ను మీలో కలుపుకోండి. నేను సంతరించుకున్న పశ్చాత్తాపం నన్ను ముంచివేస్తోంది. నన్నందులోంచి గట్టెక్కించండి'' అంటూ గాఢంగా, ఆత్రంగా అతన్ని కౌగిలించుకుందా రూపం.

రామచంద్రుడిలో కాస్త చలనం వచ్చింది.

''ఛీ దూరంగా జరుగు. ఇంతవరకూ నా అరుంధతిని తప్ప మరో ఆడదాన్ని తాకలేదు. మరో ఆడదాని పొందు నాకు అక్కర్లేదు'' దూరంగా జరిగాడు రామచంద్రుడు.

''నేను మనిషిని కాను. ప్రేతాన్ని. నన్ను దగ్గరగా తీసుకుంటే మీకు అరుంధతిని చూపిస్తాను'' అందా ప్రేతం గద్గదికంగా.

రామచంద్రుడి కళ్లు మెరిసాయి.

''నిజంగా... కానీ నీవల్లకాదు. అరుంధతి నాకంటపడదు. నన్ను కాదని కదిలివెళ్లిన కాలకూట విషం!'' అనుమానంతోనూ, ఆవేశంతోనూ అరిచాడు రామచంద్రుడు.

''లేదు. నా కోర్కె తీర్చండి. నా శక్తితో అరుంధతిని మీకంటపడేలా చేస్తాను'' నమ్మకంగా పలికింది ప్రేతం.

భార్యపై మమకారం మళ్ళీ ముంచుకొచ్చింది రామచంద్రుడికి. కళ్లెత్తి ఆశగా ఆ ఆకారంవంక చూసాడతను. మసక మసకగా వున్న ఆ పరిసరాల్లో ఏవీ కనిపించలేదు తనకి.

''అది వరంగా భావిస్తాను. నా అరుంధతి నాకు కనిపిస్తే చాలు'' లేచి నుంచున్నాడతను.

క్షణాల తరువాత మర్రి ఊడల చాటుగా ఆ ప్రేతం తన శరీరాన్ని నేలపై పరిచింది. ఆ వెంటనే రామచంద్రుడిలోని మగతనం కాస్త మార్తాండ తాండవం చేసింది.

తూరుపు తెలవారింది.

బాలభానుడి అరుణ కిరణాల తాకిడికి కళ్లు తెరిచాడు రామచంద్రుడు.

గత రాత్రి అనుభవం వెనుక భారంగా పరిణమించిన అతని శరీరం కాస్త నిస్సత్తువగా కదిలింది. నలువైపులా దృష్టిని సారించాడతను.



వ్వొద్దు

''పద్మా డార్లింగ్. మనం హైద్రాబాద్‌కి లేచిపోదామా?''

''వొద్దు మోహన్. ఆ వూరు నాకు అచ్చిరాలేదు''

''??''

— పద్మశ్రీ (మాణిక్యారం)

నిజ్జం

''నిజం చెప్పు మోహన్. అసలేం చూసి నన్ను ప్రేమిస్తున్నావ్?''

''మీ చెల్లెల్ని చూసి పద్మా''

''హా..?''

— పద్మశ్రీ (మాణిక్యారం)

పరిసరాలు నిర్మానుష్యంగా వున్నాయి.

ఎదురుగా మర్రి చెట్టు ఊడలు ఊయెల్లా ఊగుతున్నాయి. బ్రిడ్జికింది నీటి హోరు జోరుగా వినవస్తోంది.

దిగ్గున లేచి నించున్నాడతను.

క్షణాల్లో గతమంతా కళ్లముందు చక్రంలా తిరిగింది. కంగారుగా ప్రేతాత్మ కోసం నలువైపులా గాలించసాగాడతను. పేరు తెలియని ప్రేతాత్మని మూగగా మననం చేసుకుంటూ మర్రిచెట్టు వంక దిగులుగా చూస్తుండిపోయాడతను.

ఆశా దీపం కాస్త వాడిగట్టుకుపోయింది.

మనస్సులోని బాధ మరీ ఇనుమడించింది.

గుండెలు బాదుకోబోయిన అతనికి జేబులో ఓ పాడి కాగితం మడత తలిగింది.

కాగితంలోని అక్షరాలతని కళ్లల్లోకి పగడాలలా జారిపోయాయి.

''మీకంతగా అన్యాయం చేసి వెళ్లిన అరుంధతిపై మీకున్న అనురాగాన్ని గ్రహించగానే ఆవిడ హృదయం కాస్తా ద్రబ్ధలైపోయింది. పశ్చాత్తాపంతో దహించుకుపోతున్న ఆవిడ మనస్సుకి తుది క్షణంలో రాత్రి మీరందించిన ఆనందం ఓ వరంగా భావించింది. కానీ పాపంతో బరువెక్కిన శరీర భారాన్ని మాత్రం బ్రిడ్జి కింద నదిలో కడిగేసుకోవాలనుకుంది. అరుంధతిని మీకెదురుగా నిలుపుతానన్న ప్రేతం తన మాటని నిలబెట్టుకుంటోంది. వెళ్లి బ్రిడ్జి కింద నీళ్ళల్లోకి చూడండి..''

ప్రక్కనే పిడుగు పడినట్లుగా ఎగిరిపడ్డాడు రామచంద్రుడు.

బ్రిడ్జివంక తూనీగలా పరుగెత్తాడతను.

బ్రిడ్జి కింద నదిలో అరుంధతి శవం తేలిపోతూ కనిపించిందతనికి.

''అరుంధతి'' గావుకేక వేసాడు రామచంద్రుడు.

*

